6_6.qxd 2/3/2026 11:53 PM Page 1



# ఎంపీటీసీలకు అందని గౌరవం

## - ప్రభుత్వం తీరుపై వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు ఆగ్రహం



**పుల్లలచెరువు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండేళ్ళు కావస్తున్న ఈ గడచిన రెండేళ్లుగా నిలిచిపోయిన ఎంపీటీసీల గౌరవ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం ఉపాధ్యక్షుడు, పుల్లలచెరువు మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపీటీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యపు తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల అనుమతుల ద్వారా నేరుగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులైన ఎంపీటీసీల పట్ల కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలకు దాదాపు రెండు సంవత్సరాలుగా గౌరవ వేతనాలు ఇవ్వకుండా ఎగనామం పెట్టడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధుల ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎంపీటీసీలకు చెందాల్సిన బకాయిలను గౌరవ వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు. లేని పక్షంలో తమ హక్కుల సాధన కోసం ఎంపీటీసీలందరిని ఏకం చేసి రోడ్డెక్కి పెద్ద ఎత్తున ధర్నాలు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

# ఇంటి పన్నులను వసూళ్లు చేయాలి

## - డీపీఓ ఎం.వెంకటేశ్వరరావు



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పలపాడు స్వర్ణ గ్రామంను డీపీఓ వెంకటేశ్వరావు మంగళవారం పరిశీలించారు. శానిటేషన్, ఇంటి పన్నులు సర్వేలపై సిబ్బందికి సూచనలను జారీ చేశారు. తదుపరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల ప్రగతిపై పలు సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.శంకరరావు, డిప్యూటీ ఎంపీడీవోలు నారాయణరావు, రాంబాబు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి తప్పుడు ప్రచారం ఆపాలని పోలీసుస్టేషన్‌లో వినతిపత్రం అందించిన వైసీపీ శ్రేణులు



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం స్థాయిలో ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు కోట్లాది మంది ఆరాధ్యంగా భావించే వెంకటేశ్వరస్వామి ప్రసాదం గురించి నోటికొచ్చినట్లు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అయితే సీబీఐ విచారణలో సిట్ విడుదల చేసిన నివేదికలో తిరుపతి లడ్డులో ఎలాంటి జంతు అవశేషాలు కలవలేదని తెలపడంతో రాష్ట్రంలో ఎన్నడు లేని తీరులో టీడీపీ వారు రాష్ట్రంలో గందరగోళం సృష్టించే పరిస్థితులకు దారులు వెతకడం సరియైన తీరు కాదని అలాంటి సంస్కృతికి పోలీసు వారు అడ్డుకట్ట వేయాలని కోరుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ శ్రేణులు పట్టణంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం వినతిపత్రం అందించారు. ముందస్తు వ్యూహం, పక్కా ప్రణాళికతోనే టీడీపీ మూకలు అల్లర్లకు పాల్పడుతున్నారని దీనిపై లోతుగా పరిశీలించాలని తిరుపతి లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమి ఆగడాలను ఆపాలని, తప్పులు చేస్తూ, గొడవలకు తీరుకొని వైసీపీ నాయకుల ఇళ్లపై దాడులకు తెగబడుతూ గొడవలు సృష్టిస్తున్నారని, అయితే పోలీసులు కేసులు మాత్రం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పెడుతుండటం లాంటి తప్పుడు చర్యలను నిలిపివేయాలని కోరుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు యర్రగొండపాలెం పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎస్సై పి.చౌడయ్యకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఏకుల మూసాలారెడ్డి మిగతా మండలపార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, సుబ్బారెడ్డి, సత్తిరెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణాలకు రూ.4.9 కోట్లు నిధులు మంజూరు

**రాచర్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండలంలో సిసి మరియు బీటీ రోడ్ల నిర్మాణాలకు 4.9 కోట్ల నిధులు మంజూరైనట్లు రాష్ట్ర జిబిసి డైరెక్టర్ యోగానంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు అయ్యాయని ఈనెల 6వ తేదీ శుక్రవారం రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా టిడిపి అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేస్తారని తెలిపారు, ఆకవీడు ఆనంపల్లి మెయిన్ రోడ్ నుండి అక్కపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.41లక్షలు, పోతంశెట్టిపల్లెలో డబ్ల్యూబి ఎం రోడ్డుకు రూ.30లక్షలు, గిద్దలూరు-కంభం మెయిన్ రోడ్డు అనుములపల్లి జంక్షన్ నుండి గౌతవరం వరకు రీకన్స్ట్రక్షన్ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.73లక్షలు, అనుమలవీడు నుండి గంగమ్మ టెంపుల్ వరకు బీటీ రోడ్డుకు రూ.1కోటి, అనంతపురం-అమరావతి జాతీయ రహదారి హైవే నుండి లెదర్ పార్క్ మీదుగా అంకిరెడ్డిపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 65లక్షలు నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.

## శనగపంటను అమ్మదలచుకునే రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



**కంభం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

శనగ పంట అమ్మదలచుకునే రైతులు రైతు సేవా కేంద్రంలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్దనల్ల కాల్వ, నర్సిరెడ్డిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం శనగకు క్వింటాకు రూ.8వేల మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో కంది పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని తెలిపారు. శనగ పంట కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వ ధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్నచో రైతులు పేర్లను నమోదు చేసుకున్నట్లయితే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

## - కంది రైతులకు కీలక సూచనలు



**మార్కాపురం, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**

మార్కాపురం మండలంలోని నాయుడుపల్లి పెద్ద యాచవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు గ్రామ పరిధిలోని కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటల పెరుగుదల, దిగుబడి స్థితి, పురుగుల ప్రభావం తదితర అంశాలపై రైతులతో నేరుగా చర్చించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి మాట్లాడుతూ కంది కొనుగోలు కేంద్రాలు వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కంది రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించేందుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అందుకోసం ప్రతి రైతు తమకు సమీపంలోని వ్యక్తి సేవ కేంద్రాన్ని సంప్రదించి సిఎం యాపులో పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు ద్వారా ఈకేవైసీ పూర్తి చేసి నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రైతులకు మట్టి పరీక్ష నమూనాల సేకరణ విధానం, మట్టి పరీక్ష వల్ల కలిగే ప్రయోజనాలు, పంటలకు అవసరమైన పోషకాలపై అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష ఆధారంగా సరైన ఎరువుల వినియోగం చేస్తే దిగుబడి పెరుగుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సునీల్ నాయక్, గ్రామ వ్యవసాయ నాయకుడు మున్ని కాశయ్యతో పాటు పలువురు కంది రైతులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ





**మార్కాపురం, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలో రైతులకు జాయింట్ కలెక్టర్ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా భూముల రీ-సర్వే నిర్వహించి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కొత్తగా పంపిణీ చేస్తున్న పాస్ పుస్తకాలపై క్యూ ఆర్ కోడ్‌ను ముద్రించామని, దీని ద్వారా రైతులు తమ భూముల పూర్తి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. కొత్త పాస్ పుస్తకాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే రైతులు తిరిగి అర్జీలు సమర్పించవచ్చని, వాటిని సరిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజముద్రతో అధికారికంగా ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహా కుంభాభిషేకం



**మార్కాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లో ఉన్న శ్రీ షిర్డీ సాయి బాబా మందిర ప్రాంగణంలో వెలసిన శ్రీ చంద్రమోళీశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠ జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన మహా కుంభాభిషేకం భక్తుల నడుమ అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించగా, అనంతరం గోపుర కలశానికి మహా కుంభాభిషేకం చేశారు. తదుపరిమహాపూర్ణాహుతి ఘనంగా జరిగింది.అంగరంగ వైభవంగా శివ-పార్వతుల కళ్యాణోత్సవాన్ని మైలటూరి రవి, రంగానంద శర్మల బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మందిరం కార్యదర్శి గోపాలుని హరిహర రావు, కార్యక్రమ నిర్వాహకురాలు వై ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా జరిగాయి. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పద్మావతి, బీజేపీ నియోజకవర్గ నాయకులు పీవీ కృష్ణారావు, జిల్లా బీజేపీ నాయకులు శిరసనగండ్ల శ్రీనివాస్, కాలం రాజు రామకృష్ణ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సాయంత్రం శివ-పార్వతుల విగ్రహాలను మేళతాళాల మధ్య శివనామ స్మరణతో పట్టణ ప్రధాన వీధుల్లో నాగరోత్సవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ చేకూర్చారు. మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామడుగు నాగగోపి, జాయింట్ సెక్రటరీ చల్లా పవన్, కోశాధికారి పీఎల్ఎన్వి నాగరాజు, కమిటీ సభ్యులు గోపిశెట్టి కొండయ్య, సాయిబాబా, విజయ్, మోహన్, రమణారెడ్డి, రావిపాటి రామారావు, రంగాప్రసాద్, యూత్ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మందిరం మేనేజర్ సతీష్ నాయుడు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## షిర్డీ సాయి బాబా మందిరానికి రూ.23 లక్షల భారీ విరాళం



**మార్కాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో వెలసిన శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపానికి యక్కలి నారాయణ గారి ధర్మపత్ని రంగలక్ష్మి రూ.23 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మందిరం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. గతంలో కూడా యక్కలి నారాయణ దంపతులు సాయినాథునికి 6కేజీల వెండితో వెండి గొడుగు తయారు చేయించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారని మందిరం కమిటీ సభ్యులు గుర్తు చేశారు. ఈ భారీ విరాళం ప్రకటించిన సందర్భంగా దాత దంపతులను మందిరం కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మందిరం కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరిహర రావు, కోశాధికారి పీవీఎల్ఎన్వీ నాగరాజు పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు నాగ గోపి, చల్లా పవన్, మోహన్, ఖరీం, గోపిశెట్టి కొండయ్య, రంగ ప్రసాద్, సాయిబాబా, విజయ్, రమణ రెడ్డి, మహిళా కమిటీ సభ్యులు హాజరై దాతలను అభినందించారు. భక్తుల సహకారంతో మందిర అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## తహశిల్దార్ విజయభాస్కర్‌కి పలువురి సన్మానాలు, సత్కారాలు



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 3,ప్రభాతావార్త**

మండల నూతన తహశిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినటువంటి విజయ భాస్కర్‌ని పలవురు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా ప్రతినిధులు కలిసి సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాలకు అంభదించి ఎస్టియు ఏపి త్రిపురాంతకం మండల శాఖ అధ్యాపాకులు పూలదండ మరియు దుశ్యాలువతో సత్కరించి, అనంతరం ఎస్టియు ఏపి నూతన మార్కాపురం జిల్లాక్యాలెండర్ మరియు, వాల్ స్టికర్స్ ని తహసీల్దార్ చేత ఆవిష్కరంపజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల శాఖ అధ్యక్షులు ఎం జాన్ శామ్యూల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఏడుకొండలు, సహాయ కార్యదర్శి జాన్ ప్రసాదరావు మరియు మిగతా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం ఒడ్డుపాలెం సర్పంచ్ ముండ్లమూరు పిచ్చయ్య, వైస్ సర్పంచ్ మన్నవ శ్రీనివాసులు, గ్రామంపార్టీ అధ్యక్షులు ఐనవోలు నాగ మల్లేశ్వర రావులు కలసి శాలువా కప్పి సన్మానించారు

# వ్యాధుల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలి



**రాచర్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే వెంటనే చికిత్సలు చేయించుకోవాలని అనుమలవీడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి కె రమేష్ అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పర్శ లెప్రసి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ కె రమేష్ బాలికలకు వైద్య పరీక్షలు చేశారు. రక్త నమూనాలు సేకరించి హిమోగ్లోబిన్ మరియు రక్త గ్రూపుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థినీలతో మాట్లాడుతూ విద్యార్థినీలు ఆరోగ్యంపట్ల ఏవైనా సమస్యలు ఎదురైతే పాఠశాల సిబ్బందికి తెలియజేసిన యెడల వారు తమకు సమాచారమిస్తారని వెంటనే చికిత్సలు నిర్వహించేందుకు వీలు ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎం ప్రసాద్, వీర కుమారి, రామాంజనేయులు, లక్ష్మీ, సలీమా, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశాలు సంతోష్ కుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చింతల, మర్రిపాలెంలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న, జొన్న పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు, కత్తెర పురుగును గుర్తించడం జరిగింది. ఈ పురుగు నివారణకు ఏమమేక్టిన్ బెంజుయేట్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని అలాగే ముప్వులో కార్బోఫిరాన్ 3జి గుళికలను నాలుగు కేజీలు ఎకరానికి మోసులలో వేసినట్లయితే పురుగు అరికట్ట వోవచ్చు అని తెలిపారు. అలాగే చింతల గ్రామంలో ఆర్‌ఏడీ- వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద 16 మంది రైతులను ఎంపిక చేసి వారికి సమీకృత వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం తేనెటీగల పెంపకం చేసుకున్నా రైతులకు కుటుంబానికి 30 వేల రూపాయలు రాయితీ వస్తుందని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఈ పంట నమోదు, భూసార పరిరక్షణ పథకం రైతు విశిష్ట నమోదు సంఖ్య, రైతు యాప్ వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు. రబిలో సాగు చేసిన పంటలను 20.02.2026 లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అలాగే రైతు ఈకేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పరిపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష కార్డులపై అవగాహన



**తాళ్లూరు, ఫిబ్రవరి 3,ప్రభాత వా**

భూసార పరీక్ష కార్డులపై జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయా ధికారి వి.వి.శేషమ్మ, దర్శి కృషి విజ్ఞాన కేంద్రంప్రతినిధి టి.వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయాధికారి బి. ప్రసాదురావు ఆధ్వర్యంలో మండలంలోని శివరాంపురం,బొద్దికూరపాడు గ్రామాల్లోని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల కార్డు, నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ,జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. ప్రసాద రావు మాట్లాడుతూ వ్యవసాయ పథకాలు, ఏ.పి. ఎఫ్.ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రధాన పంటలలో చీడపీడల నివారణ గురించి వివరించారు.అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ,సమస్యాత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల గురించిన కరపత్రాలను రైతులకు అందజేశారు. వైఎల్ఎం146 నువ్వులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి,నాయకులు పి. రమణారెడ్డి, వీఏఏలు,రైతులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్లలో జరుగుతున్న యూనిఫైడ్ సర్వేను మంగళవారం ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించేందుకే ఈ సర్వేను చేపట్టామని అన్నారు. ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్) నిర్వహణలో సిబ్బంది నిరక్ష్యం వహించవద్దని ఆయన సిబ్బందికి సూచించారు. కాబట్టి సర్వే కచ్చితంగా జరగాలని,సిబ్బంది ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారం తెలుసుకొని సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ వెంకటేష్ పంచాయితీ కార్యదర్శి ఎంవి నాయక్, డిఎ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### - జిల్లా సీఐటీయు కార్యదర్శి రాయల మాలకొండయ్య డిమాండ్



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌ని ఆశాలుగా మార్పు చేయాలని లేబర్‌కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమంతునిపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డేలో పాల్గొని వారు మాట్లాడుతూ అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్య రంగానికి జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ అమ్మకాన్ని ఆపాలని ప్రజా సంపదను కాపాడాలని, రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఏఎన్ఎం జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, చెన్నమ్మ, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేను బాధ్యతగా చేయాలి

## - ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

కుటుంబ సర్వేను బాధ్యతగా ఖచ్చితత్వంతో చేయాలని ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు అన్నారు. మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. సర్వేలో కుటుంబంలో ఎంత మంది ఉద్యోగులు ఉన్నారు. ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారు అనేది స్పష్టంగా ఉండాలన్నారు. అదే విధంగా సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి




**పొన్నలూరు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండలంలో సమర్థులైన నాయకులను గుర్తించి గ్రామస్థాయి నుండి సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని వైయస్సార్ సీపీ పార్టీ మండల నాయకులు పలువురు అభిప్రాయపడ్డారు. మండల కేంద్రమైన పొన్నలూరు లో మండల పార్టీ అధ్యక్షులు దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికార పక్షం చేసే అరాచకాలను,కక్ష సాధింపు చర్యలను ఎదుర్కోవాలంటే బలమైన కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు ఐకమత్యంగా ఉండి సమస్యలను ఎదుర్కోవాలని, జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండేపి వైసిపి పార్టీ ఇంచార్జి,మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకే పెద్ద పీట వేస్తుందని అధైర్య పడవద్దని అన్నారు.బూతు స్థాయిలో పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు పార్టీ ఇస్తుందని అదేవిధంగా బూతు స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించే అవకాశం ఉందని ఆయన హామీ ఇచ్చారు. స్థానికంగా అందుబాటులో ఉండే నాయకులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని సూచించారు.అధికారపక్షం ఆగడాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి దౌర్జన్యాలను ఎండగట్టాలని కోరారు. గెలుపే ధ్యేయంగా పనిచేసుకోవాలని కోరుతూ వైసీపీ పార్టీలో గణనీయమైన మార్పు తీసుకొచ్చామని కోవర్టులను గుర్తించి,కలుపు మొక్కలను ఏరివేయాలనే ఉద్దేశంతోనే మండల కమిటీలను వేస్తున్నామన్నారు. ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా పార్టీని బలపరచాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో పాటు చెల్లించే కార్యక్రమాలు ఉన్నాయని భరోసా ఇచ్చారు.కొండేపి నియోజకవర్గం పై జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక దృష్టి ఉందని, 2029లో తప్పనిసరిగా గెలిచి తీరుతామని అన్నారు.స్థానిక సంస్థలలో గట్టి పోటీ ఇవ్వాలని గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీకి సిద్ధంగా ఉండాలని కోరారు. కొండేపి నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలంగానే ఉందని గత ఎన్నికలలో 43!! ఓట్లు పడ్డాయని నియోజకవర్గంలో 92000 ఓట్లు వైసీపీకి పడ్డాయని గుర్తు చేశారు. మండలంలో వైసిపి పార్టీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో మూడు వేలకు పైగా మెజారిటీ రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం రోజుకు ఒకరి మీద దాడి జరుగుతుందని అంబటి రాంబాబు, జోగి రమేష్, తదితర నాయకుల మీద దాడి చేయటం హేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతి రెడ్డి, జిల్లా కార్మిక విభాగం కార్యదర్శి మన్నెం వెంకటేశ్వర్లు,మండల పార్టీ నాయకులు కాటా మాధవరావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి,యువ నాయకులు గడ్డం వేణు, జేష్ఠ వేణు, వెన్నపూస రమేష్ రెడ్డి, తదితర మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత నైపుణ్య అభివృద్ధితోనే - ఉద్యోగ భవిష్యత్తు



**దర్శి, పిబ్రవరి 3, ప్రభాతవార్త**

యువతకు ఉద్యోగాలు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం పలు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు జిల్లా రూట్‌సెట్ సీనియర్ ఫ్యాకల్టీ యువీకే బాపూజీ తెలియజేశారు. డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండల వెలుగు మహిళా సమైక్య కార్యాలయం నందు యువతకు ఉద్యోగ, ఉపాధి నైపుణ్య అభివృద్ధి అంశాలపై మండల సదస్సుకు జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం.హనుమంతరావు, ఏపీవో టి.వెంకటరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటేష్, జెస్సీ గ్లోరి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బూచేపల్లి



**దర్శి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని వీరాయపాలెం గ్రామంలో ఆశా వర్కర్ పని చేస్తున్న రాయపూడి సామ్రాజ్యం అనారోగ్యంతో మరణించగా సామ్రాజ్యం కుటుంబ సభ్యులకి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశానుసారం దర్శి వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, దర్శి వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, దర్శి మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానంల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సామ్రాజ్యం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి బూచేపల్లి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన ఏవో శేషారెడ్డి



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
మండలంలోని చుండి రైతు సేవ కేంద్రంలోని అమ్మపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. మండల వ్యవసాయ అధికారి కేవీ శేషారెడ్డి మాట్లాడుతూ రైతులను గ్రామంలోని రైతులందరూ రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సాగు యాజమాన్య పద్ధతులతో మెలుకువలను తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని కోరారు. స్థానిక రైతు వరి పంటను పరిశీలించి ఎరువుల యాజమాన్య పద్ధతులపై తగు సూచనలను వివరించారు. యూరియా వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయంకు మారాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ సిబ్బంది రఘువీర్ యాదవ్, హరికృష్ణ, సంతోష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నె సాంబశివరావు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నాఉ. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాంత గనులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం వీఓఏ, ఆర్పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కనీస పెన్షన్ రూ.9వేలు తక్కువ లేకుండా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయుసీ నాయకులు ఆవుల యోగయ్య, వై.వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల సంఘం (86-87 బ్యాచ్) ఆధ్వర్యంలో మంగళవారం పెద్దారవీడు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న బాల బాలికలకు 50 మందికి మరియు కలనూతల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు 20 మందికి పదవ తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం (86-87 బ్యాచ్) అధ్యక్ష, కార్యదర్శులు గుంటక సుబ్బారెడ్డి, అన్నా రాము మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ ద్వారా బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ శ్రీనివాసరావు, అనుముల ఆంజనేయులు, అక్కల నారాయణ, సహచర మిత్రులు కందుల బలరాం రెడ్డి, సాదుల యోగిరెడ్డి, మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా నూతన కమిటి ఎన్నిక



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో నూతన మార్కాపురం జిల్లా మాలల జేఏసీ, ఉద్యోగ సంఘం నాయకులను ఎన్నుకున్నారు. మార్కాపురం జిల్లా మాలల జె.ఏ.సి అధ్యక్షులుగా మాలపోలు శాంతకుమార్, మాలల ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా గోపనబోయిన శ్యామ్యూల్, ప్రదానకార్యదర్శిగా మంచా సాయి, మార్కాపురం జిల్లా ఉపాధ్యక్షులుగా గొట్టిముక్కల యోహాన్, కటికల బాలబాదుర్ల, జాయింట్ సెక్రటరీగా పరదేశి శ్రీనివాసులు, కలవకూరి అబ్రహం, కోశాధికారిగా కోండ్రు పిచ్చయ్య, ఉపకోశాధికారిగా వేమ శంకర్, గౌరవ సలహాదారులుగా జనుమాల నాగయ్య, పరదేశి రాజశేఖర్, కలవకూరి శాంతారాజ్‌లను, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా మురారి కొండయ్య, అక్కి దాసరి చిన్నయ్య, మురారి సురేష్, శ్రీపల్లె వర ప్రసాద్, ప్రతాప్, శ్రీధర్ల బర్నబాస్‌లను, కార్యవర్గం సభ్యులుగా జక్కం పవన్ కుమార్, గుల్ల ఓబులు, చీదర్ల రమేష్ బాబు, గుల్ల విజయ అను వారు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తుల్లిబిల్లి అశోక్‌బాబు మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న విద్యా, ఉద్యోగాల అన్యాయాలు గురించి వివరించారు. మార్కాపురం జిల్లా మాలల జె.ఏ.సి మరియు ఉద్యోగ సంఘం నియమించిన నాయకులతో మాలల జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం మార్కాపురం జిల్లా మాలల జేఏసీ, మరియు ఉద్యోగ సంఘం నాయకులను ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జేఏసీ నాయకులు చిడితోటి శ్రీరాములు, మేడికొండ లక్ష్మీనారాయణ దాసరి ప్రసాద్ పులగర కృష్ణయ్య పాల్గొనారు. మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల మాలలు నాయకులు పాల్గొన్నారు.

# అధికారమిచ్చింది ప్రజలకు సేవ చేయడం కోసం

**- అక్రమ అరెస్టులతో దుర్వినియోగం చేయడం కోసం కాదు**

**- వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్**



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
టీడీపీ నాయకత్వంలోని కూటమికి ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చేయడం కోసమని, ప్రధాన ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టలు చేసి అధికార దుర్వినియోగం చేయడం కోసం కాదని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఓ కారణం చూపి వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను రాష్ట్ర ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారన్నారు. కూటమి సర్కార్ తన తీరును మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. మంచి పాలన అందించి తమకు మేలు చేస్తారన్న ఏకైక కారణంతో రాష్ట్ర ప్రజలు కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని సర్కార్ వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా వారి ఇళ్లపై దాడులు చేయడం ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ అక్రమ అరెస్ట్ లు చేయడం మాని ప్రజలకు ఎలా మేలు చేయాలో ఆలోచించాలని ఆయన సూచించారు. లేకపోతే కూటమి సర్కార్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

# స్టేట్‌లో ప్రధమస్దానంలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి సారీష్




**కందుకూరు పిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఖేలో ఇండియా ఎన్టీపీపీ అమరావతి సిటీ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్ అండర్-15లో (బాణవిద్య)లో కందుకూరు బిఆర్ ఆక్స్‌పర్డ్ పాఠశాల 8వ తరగతి విద్యార్ధి సారీష్ స్టేట్ ఫస్ట్ సాధించారు. విజయవాడ ఇందిరా గాంధీ పుట్ బాల్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు డైరక్టర్ బాలబాస్కర్‌లు సారీష్‌ను అభినందించారు. ఈ విజయం విద్యార్థులకు ఆదర్శమన్నారు. విద్యార్థుల క్రీడాసక్తి విద్యాభివృద్ధికి దోహదం చేస్తుందని డైరక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు అధికారుల బృందం పలు ప్రాంతాలు పరిశీలన



**సంతనూతలపాడు(మద్దిపాడు), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
మద్దిపాడు మండలంలో ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారణకు పలుప్రాంతాలను పోలీసు, రవాణాశాఖ, ఎన్‌హెచ్ఏఐ ఆర్అండ్‌బి అధికారులు బృందం మంగళవారం నాడు పరిశీలించారు. ప్రమాదాలు నివారణకు చేపట్టాల్సిన చర్యలను అధికారుల బృందం ఈ సందర్భంగా గుర్తించారు. వీరు మద్దిపాడు మండలంలోని జాతీయ రహదారిలోని గుళ్ళపల్లి నుండి ఏడుగుండ్లపాడు వరకు గల ప్రాంతాలను పరిశీలించి ప్రమాదాల నివారణకు సంబంధించి ఆయా పాయింట్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారిణి సుశీల, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య, ఎన్‌హెచ్ఏఐ ఆర్అండ్‌బి అధికారులు బృందం పాల్గొన్నారు.

# అంకమ్మతల్లికి విరాళం రూ.25,116లు



**కందుకూరు పిబ్రవరి 3, ప్రభాతవార్త**
కందుకూరు గ్రామదేవత శ్రీఅంకమ్మతల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి భక్తుల విరాళాల పరంపర కొనసాగుతుంది. స్వర్గీయ శెట్టి చిన్నకొండయ్య ధర్మపత్ని కొండమ్మ గార్ల జ్ఞాపకార్థం పెద్ద కుమారుడు వెంకట నరసింహారావు ధర్మపత్ని పద్మావతిలు రూ.25,116లు ఆన్లైన్ ద్వారా అందచేశారు. ఇందుకు సంబందించిన ధృవపత్రాలును ఆలయనిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజుమురళీమోహన్, పిడికిటి వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఇందుకు దాతలను కమిటీసభ్యులు అభినందించారు. ఆమ్మవారి కృపకు పాత్రులవుతారని ఆకాంక్షించారు.

## సమ్మె నోటీసు అందజేత



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నట్లు మండలంలోని అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఆశా వర్కర్లు సమ్మె నోటీసును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కార్యదర్శి జి.బసవపున్నయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అదే విధంగా వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన చీకటి చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం చేపట్టిన ఉద్యమ ఫలితంగా దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం తిరిగి మరలా ఆ చట్టాలను అమలు చేసేందుకు పూనుకుందని విమర్శించారు. అదే విధంగా గ్రామీణ పేదలకు ఆసరాగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పేరుమార్చి రాష్ట్రాలపై భారం మోపిందని తద్వారా ఆ పథకం ఎత్తివేసేందుకు కుట్రలో భాగమే అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా 12వ తేదీన కార్మిక, కర్షక, రైతాంగం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలి




**బల్లికురవ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశాడే సందర్భంగా గుంటుపల్లి పీహెచ్‌సీలో ఆశా వర్కర్లతో కలిసి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చి, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తుంది. ఈ విధానాన్ని వెంటనే కార్మిక వర్గం వ్యతిరేకించాలని, అందులో భాగంగా ఈనెల 12వ తేదీ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఒక్క రోజు సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, తదితర సంఘటిత కార్మికులు, గ్రామీణ ప్రాంతాలలో పని చేసే ఉపాధి కార్మికులు, రైతు కూలీలు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం స్థానిక వైద్యాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు శివలీల, నాగమల్లేశ్వరి, భారతి, మరియకుమారి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలితీరుస్తున్నా కందుకూరు అన్నా క్యాంటీన్

**- రోజుకు 1200 మందికి పైగా రూ.5లకే బోజనం**

**- చైర్మన్ కొండలరావు వెల్లడి**



**కందుకూరు పిబ్రవరి 3, ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ నిత్యం వందలాదిమంది అన్నార్తులకు ఆకలితీరుస్తుందని అన్నాక్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు తెలిపారు. తద్వారా ఆకలితో ఉన్న అనేక మందికి సకాలంలో కేవలం రూ.5లకే ఆహారపదార్థాలు అందిస్తుందని ఆయన తెలిపారు. క్యాంటీన్ సేవల అవసరం రోజురోజుకూ పెరుగుతందన్నారు. మంగళవారం ఆయన క్యాంటీన్‌ను సందర్శించారు. ఆహారపదార్థాల శుచిశుభ్రత నాణ్యతాప్రమాణాలతోపాటు నిర్వహణా తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు 15న క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుచే ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటినుంచి నిరంతరం ఎమ్మెల్యే పర్యవేక్షణలో మునిసిపల్ కమీషనర్ అనూషా నేతృత్వంలో ఈ క్యాంటీన్‌ను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కొండలరావు తెలిపారు. ఉదయం 7.30 నుంచి రాత్రి 9.30వరకు నిత్యం టిఫన్, భోజనంసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 1000 నుంచి 1200మందిదాకా ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా నిరుపేదలు, మధ్యతరగతివారుతోపాటు స్థానికులు సైతం బోజనం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సహకారంతోపాటు ఎమ్మెల్యే పిలుపుతో దాతల సహకారం సైతం గణనీయంగా అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ముందుచూపుతో ఈ పథకం ఏర్పాటు చేశారన్నారు. తద్వారా ఎంతో మంది అన్నార్తుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిలిపివేయడంతో లబ్దిదారుల శాపనార్థాలును గత పాలకులు చవిచూశారన్నారు. ఈ క్యాంటీన్ నిర్వహణ ఇతర దాతలకు ఆదర్శంగా ఉందన్నారు. దీంతో ప్రముఖుల, దాతలు ప్రత్యేక సందర్భాలలతో ఈ క్యాంటీన్‌కు ఆహారపదార్థాలను సమకూరుస్తున్నట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా, నిర్విఘ్నంగా అడిగినవారికి లేదనకుండా భోజనం అందించెందుకు ఎమ్మెల్యే సూచనలు చేశారని కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి మెంబరు ప్రవీణ్‌కుమార్, పట్టణ మాజీ మహిళానేత మరియు పరిశీలకులు గుండవరపు లక్ష్మిరమేష్, సూపర్‌వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలే ఆరోగ్యానికి పునాది

**- కిచెన్ గార్డెన్‌ల ద్వారా స్వయం పోషణ సాధ్యమవుతుంది**

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాల చెన్నయ్య**



**మార్కాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రేడ్-4, గ్రేడ్-5 ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం మార్కాపురం మండలంలోని పెద్దనాగుల వరం గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాల చెన్నయ్య నాయకత్వం వహించగా, గ్రామ స్వచ్ఛత, పోషణ, ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే మ్యాజిక్ డ్రెయిన్స్, సోప్ పిట్స్, కిచెన్ గార్డెన్‌ల నిర్మాణ విధానం, వాటి వల్ల కలిగే లాభాలను గ్రామ ప్రజలకు సులభంగా వివరించారు. గ్రామాల్లో వ్యర్థాల సమర్థ నిర్వహణతో పాటు పరిశుభ్రత పెంపొందించడం, ఇంటింటా పోషకాహార భద్రత సాధించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. కిచెన్ గార్డెన్‌ల ద్వారా స్వయం పోషణ సాధ్యమవుతుందని, కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టివోటిలు పి శోభన్ బాబు, ఏ రామకృష్ణ, శేషగిరిరావు, పంచాయతీ అభివృద్ధి అధికారి బి.వెంకటేశ్వర్లు, ఏపీవో నాగరాజు, ఈసీ బెల్లంకొండ కిషోర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ వ్యవస్థ పాత్ర ఎంత కీలకమో చాటుతూ ఈ శిక్షణ కార్యక్రమం అందరి ప్రశంసలు పొందింది.

## పలు గ్రామాల్లో యుఎఫ్ఎస్ సర్వే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను పరిశీలించిన అధికారులు బృందం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం చంద్రపాలెం, తక్కెళ్ళపాడు, ఎనికపాడు గ్రామాల్లో మంగళవారం నాడు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) పి.రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో అరుణ కుమారిలు పరిశీలించారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని వారు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎనికపాడు హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు బృందం పరిశీలించి పరిశీలించారు. పాఠశాల పరిసరాలను వారు పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు సంబంధించి 100 రోజుల ప్రణాళిక అమలుపై అధికారులు బృందం క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పదవ తరగతి నందు నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ అభివృద్ధి అధికారులు మౌనిక ,ఈశ్వర్‌రెడ్డిలు వీఆర్వోలు సంజీవరావు, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యాధికారి డాక్టర్ వంశీధర్‌కు సత్కారం




**సింగరాయకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉత్తమ వైద్యాధికారిగా ఎంపికైన డాక్టర్ వంశీధర్‌కు ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది వంశీదర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధీరేందర్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీధర్ ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఆయన చేసిన కృషి ప్రశంసార్హమని పేర్కొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ ఆయేషాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, డాక్టర్ కలైసెల్వం, కమిటీ హెల్త్ ఆఫీసర్ పీరయ్య, కళ్యాణి, రాజమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, సిహెచ్ఓలు శ్రీనివాసులు, మహేంద్ర, సుభాకర్, విజయమ్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు న్యాయం చేయాలి - టీచర్స్ గిల్డ్ డిమాండ్



**సింగరాయకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 136 ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సర్వశిక్ష అభియాన్ అధికారులు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్యారెంటీ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (బిఎలివి) కార్యక్రమాన్ని 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు డిసెంబర్ 8 నుంచి మార్చి 26 వరకు అమలు చేయాలని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1.10 నుంచి 3.30 గంటల వరకు తెలుగు, గణితం, ఇంగ్లీష్‌లో కనీస సామర్థ్యాలు పెంపొందించేలా ఈ కార్యక్రమం రూపొందించారని చెప్పారు. అయితే ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు ఎలాంటి బోధనా మెటీరియల్ అందజేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 75 రోజులపాటు సాగే ఈ కార్యక్రమాన్ని మెటీరియల్ లేకుండా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే అవసరమైన సామగ్రిని అందించి ఎయిడెడ్ విద్యార్థులపై వివక్ష చూపకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జిల్లాస్థాయి విజేతలను సత్కరించిన వాసవి క్లబ్ బృందం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్లో మంగళవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో వివిధ పోటీల్లో జిల్లా స్థాయి విజేతలైన పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు అన్నవరపు లిఖిత, కుడుముల శ్రావ్యలను సంతనూతలపాడు వాసవిక్లబ్, వాసవి మహిళాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఒంగోలులో ఇటీవల జరిగిన 57వ జిల్లా అవతరణ దినోత్సవ వేడుకల్లో జరిగిన క్విజ్ తదితర పోటీల్లో చిలకపాడు హైస్కూల్ విద్యార్థినిలు లిఖిత, శ్రావ్యలు ముందంజలో నిలిచారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సదరు జిల్లా స్థాయిలో ముందంజలో నిలిచిన విద్యార్థినీలైన లిఖిత, శ్రావ్యలకు ఉత్తమ అవార్డులను అందజేశారు. జిల్లా స్థాయిలో విజేతలైన లిఖిత, శ్రావ్యలను, వీఇని ముందంజలో నిలిచేందుకు పాటుపడిన పాఠశాల గైడ్ టీచర్ శకుంతలదేవిని తదితరులను ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, సెక్రటరి శిఘాకొల్లి రాజేష్, తదితరులు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ హెచ్ఎం పి.స్వప్న రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఎం ఆత్రేయ, పీఈటీ భవనారాయణ, గైడు టీచర్ శకుంతల దేవి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది చిలకపాడు హైస్కూల్‌కు సంబంధించిన జరిగే పదవ తరగతి పరీక్షలు నందు ప్రథమ, ద్వితీయ, స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.2వేలు, వెయ్యి రూపాయలను అందించనున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు ఈ సందర్భంగా ప్రకటించారు.

## ఎండ్లూరులో యుఎఫ్ఎస్ సర్వే స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలో సచివాలయం సిబ్బంది మంగళవారం నాడు నిర్వహిస్తున్న యుఎఫ్ఎస్ సర్వే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆవులయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బ్యారెన్‌కు అగ్ని ప్రమాదం సంభవించి రూ.4లక్షలు ఆస్తినష్టం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట దిగువనగల మాధవరాయని కుంట దగ్గర మంగళవారం వేకువ జామున కందుకూరి సుధాకర్, కందుకూరి మల్లిఖార్జునరావులకు సంబంధించి పొగాకు బ్యారెన్‌కు అగ్ని ప్రమాదం సంభవించి సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ చేసే ఆస్తి నష్టానికి గురైంది. కర్ర జారి మొద్దుగొట్టంపై పడి అఖిల ప్రమాదం సంభవించింది. ఈ సందర్భంగా 900 పొగాకు అల్లిన కర్రలు, బ్యారెన్ టైర్లు, గొట్టాలు, రేకులు దగ్ధమయ్యాయి. ఒంగోలు అగ్ని మాపక సిబ్బంది వారు విచ్చేసి మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

# 12న జరగనున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

**- ఏఐటీయూసీ, సీఐటీయూ సమావేశంలో అందే నాసరయ్య పిలుపు**



**మార్కాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక నేతలు పిలుపునిచ్చారు.
మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్ లు వల్ల కార్మిక చట్టాలు, కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయని విమర్శించారు. కార్మికుల భద్రత, ఉపాధి హక్కులు, వేతనాల పరిరక్షణను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి ఎస్.కె. కాసిం, సిఐటియు జిల్లా కార్యదర్శి డి. సోమయ్య, డి.కె.ఎం. రఫీ తదితర కార్మిక నాయకులు పాల్గొని ప్రసంగించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, 12న జరగనున్న సమ్మెలో కార్మికులంతా పాల్గొని ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## రైతు మిత్ర బృందం క్షేత్ర పర్యటన




**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పొగాకు బోర్డు దక్షిణ ప్రాంత నల్లరేగడి నేలల ప్రాంతీయ అధికారి శీలం రామారావు అధ్యక్షతన పొగాకు కంపెనీ ప్రతినిధులతో కూడిన మిత్ర బృందం వెల్లంపల్లి వేలం కేంద్రం పరిధిలోని కొర్రపాటివారి పాలెం, విఠలాపురం, ముండ్లమూరు, మారెళ్ళ గ్రామాలలో పర్యటించారు. పొగాకు తోటలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్‌లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పరిపక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలవాలని రెలిచిన ఆకులను టార్పాలిన్ పట్టలపై ఉంచాలని బ్యారన్‌లో గాలి ప్రసరణ తగిలేటట్లు కర్రలను ఉంచుకోవాలని, క్యూరోమీటర్లను తప్పనిసరిగా వాడాలని తెలిపారు. పక్వానికిరాని ఆకులను బ్యారన్ పై భాగంలో ఉంచాలని సూచించారు. గ్రేడింగ్‌లో తప్పనిసరిగా బోర్డు సూచించిన ప్రకారం గ్రేడ్ వేయాలని తద్వారా మార్కెట్‌లో మేలమి ధర పొందవచ్చని తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగివైరు చోరీ

**- క్లూస్‌టీమ్‌తో పరిశీలించిన పోలీసులు**



**ముండ్లమూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలం కరెంట్ ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముండ్లమూరు మండలం సింగన్నపాలెం గ్రామస్తుడైన మానం వెంకటరావు తండ్రి పెద్ద యోగయ్య అని అతని పొలంలో గల ట్రాన్స్ ఫార్మర్‌ను ఈనెల 1న రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు ట్రాన్స్‌ఫార్మర్‌ను దిమ్మె నుండి కింద పడి వేసి పగలగొట్టి అందులో గల రాగి వైరును దొంగిలించుకునిపోయినట్లు ఫిర్యాదు ఇవ్వడంతో సదరు ఫిర్యాదు మేరకు ముండ్లమూరు ఎస్సై కేసు నమోదు చేసి, సదరు నేరస్థలం వద్దకు ముండ్లమూరు ఎస్సై కే.కమలాకర్ క్లూస్ టీంతో నేల స్థలం పొలం వద్దకు వెళ్లి విచారించారు.

# 9వ వార్డులో మౌలిక వసతులకు శ్రీకారం

**- సైడు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**



**కనిగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. వార్డు ప్రజల దీర్ఘ కాల సమస్యల పరిష్కారానికి కీలకమైన సైడు కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.2.30 లక్షల వ్యయంతో కోమటికుంట్ల కేశవ ఇంటి వద్ద నుంచి చిల్లా ఓబుల్ ఇంటి వరకు సైడు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50 లక్షలతో షేక్ సుకూర్ నివాసం నుంచి పఠాన్ గౌస్ హోమ్ వరకు సైడు కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించడం ద్వారా సౌకర్యవంతమైన జీవన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# 12వ వార్డులో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- కొత్త స్తంభాలు ఏర్పాటు - ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో చర్యలు**



**కనిగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో విద్యుత్ స్తంభాలు లేమితో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు స్పందించి కొత్తవిద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యను త్వరగా పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, క్లస్టర్ ఇన్‌చార్జి బుల్లా బాలబాబు, బూత్ ఇన్‌చార్జి రాచపూడి సుధీర్, వార్డు కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు

**- అరవిందరెడ్డి, ఆకుపాటి వెంకటేష్**



**పామూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పామూరు మేజర్ పంచాయతీలోని మాజీ కార్యదర్శి గుత్తి రంగయ్య వీధిలో పలు వీధుల్లో నీటి సమస్యలపై దృష్టి సారించిన గ్రామ పంచాయతీ ఈవో జీవీ అరవిందరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రానున్న రోజుల్లో వేసవి కాలం కావడంతో పామూరు మేజర్ పంచాయతీలోని పలు వీధుల్లో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ఎల్లప్పుడూ నీరు అందించేలా కృషి చేయాలన్నారు. పామూరు మేజర్ పంచాయతీ ఈవో జీవీ అరవింద రెడ్డి మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పంచాయతీలోని పలు వీధుల్లో నీటి సమస్యలపై ఆరా తీశారు. రానున్న రోజుల్లో వేసవి కాలం కావడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు యువ నాయకులు స్థానిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, టీడీపీ మండల కార్యదర్శి ఇండ్ల నరసింహారావు, టీడీపీ పట్టణ మాజీ ఎస్సీ సెల్ నాయకులు యాదల కొండయ్య, కంత కొండయ్య, పంచాయతీ అధికారులు గరికపాటి వెంకట్రావు, గుత్తి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు అన్నదానం



**మార్టూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో గుంటూరు వాస్తవ్యులు ముప్పవరపు నరేంద్ర సుధారాణి వారి కుమార్తె హాసిని స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపించారు. దూర ప్రాంతం నుంచి ఇక్కడ అన్నదానం జరిపించిన నరేంద్ర సుధారాణి దంపతులకు వారి పేరుతో అన్నదానం నిర్వహించిన రోటరీ క్లబ్ వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు అంకయ్య, ఖాజా హుస్సేన్, కరణం లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఈస్ట్‌చౌటపాలెంలో పొలం పిలుస్తోంది



**దర్శి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని ఈస్ట్‌చౌటపాలెం గ్రామంలో మండల వ్యవసాయాధికారి కే.రాధ ఆధ్వర్యంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్లురెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యవసాయాధికారి కే.రాధ వ్యవసాయశాఖ ద్వారా అమలు జరిగే పథకాలు, ఏపీఎఫ్ ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. టి.వెంకటేశ్వరరెడ్డి, శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారు ప్రధాన పంటలలో చీడ పీడల నివారణ గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగుచేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ నాగమల్లేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి దేవస్థానం చైర్మన్‌గా యక్కలి కాశీ విశ్వనాదం



**మార్కాపురం ,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పశ్చిమ ప్రాంతంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్న కేశవ దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా రెండవ సారి యక్కలి కాశీ విశ్వనాధంని నియమిస్తూ ఆ శాఖ రాష్ట్ర కార్యాలయం నుండి మంగళవారం ఉత్తర్వులు జారి అయ్యాయి. ఈయన నియామకం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్త మవుతున్నాయి. గతంలో ఈయన చైర్మన్‌గా పనిచేసిన కాలంలో రాష్ట్రంలో ఒక్క తిరుమల తప్ప మరెక్కడా లేని విధంగా మార్కాపురంలో చెన్నకేశవ స్వామి ఆలయానికి వెండి రథం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆలయ కమిటీ సభ్యులుగా ఆలంపల్లి శ్రీనివాసులు, బోధనపు ఆశాజ్యోతి, చకిలాం వెంకట నారాయణ రావు, విజయరావు వెంకట నరసింహ రావు, పిన్నిక విజయలక్ష్మి, తుంబేటి వెంకట లక్ష్మీ సుబ్రమణ్యం, రావిపాటి రామారావు,ఎం.గోవిందమ్మ, పిల్లి లక్ష్మమ్మ, అంబడిపూడి వెంకట నారాయణమ్మలు నియమితులయ్యారు. అలాగే ఎక్స్ అఫిషియో సభ్యులుగా శ్రీపతి అప్పనాచార్యులు కొనసాగనున్నారు. ఆలయ చైర్మన్‌గా రెండవ సారి నియమితులైన సందర్భంగా యక్కలి కాశీ విశ్వనాదం మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి వారికి సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, ముఖ్యంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ పురోభివృద్ధికి శాయు శక్తుల కృషి చేస్తామని ఆలయ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాదం తెలిపారు. నా నియామానికి కృషి చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారికి మరియు పార్టీ నాయకులకు యక్కలి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి శాయుశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## శివరాజ్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ



**దర్శి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
శివరాజ్‌నగర్ పాఠశాల ప్రాథమిక పాఠశాల నందు విద్యార్ధులకు రాత పుస్తకాలు పంపిణీ చేయటం జరిగింది. దాత నేలపాటి మహేష్ బ్యాంకు మేనేజర్ రూ.10వేలు విలువ చేసే నోట్ బుక్స్ పంపిణీ చేశారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అండ్ దర్శి బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఖాదర్ మస్తాన్ హాజరై తన చేతుల మీదుగా పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ దాతల నుండి పాఠశాలలోని పేద విద్యార్ధులకు కావాల్సిన అనేక రకాల బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఆట వస్తువులు సేకరించి, ఇప్పిస్తున్న హెచ్ఎం ధనిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, దాత నేలపాటి మహేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబీర్ సర్ ఖాదర్ వలి, రామారావు, సుజాత, సంధ్యారాణి పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లు సమ్మె నోటీసు అందజేత



**వేటపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో వేటపాలెం మండలంలోని రెండు పీహెచ్‌సీలలో గల ఆశా వర్కర్లు అందరూ సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలియజేస్తూ వేటపాలెం పందిళ్లపల్లి పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వై.స్వాతి కిరణ్, డాక్టర్ వై.జయకుమార్ లకు సమ్మె నోటీసు అందజేశారు. మంగళవారం ఆయా పీహెచ్‌సీల పరిధిలో జరిగిన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశాలుగా మార్పు చేయాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్‌ల సాధన కోసం కేంద్ర, కార్మికుల సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా 2026 ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు. ఇతర సౌకర్యాలు కల్పించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలి, దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని, చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్య రంగానికి జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాలన్న డిమాండ్‌లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో కే.రాణి, పి.శారద, ఏ.మాణిక్యం, డి.కోట మహాలక్ష్మీ, కే.సౌభాగ్యం, పీవీ విజయ కుమారి, పి.లీలభవాని, కే.సుకుమాల పాల్గొన్నారు.

## ఐహెచ్‌ఆర్సీ జెనీవా జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా న్యాయవాది రాజేశ్వరి



**చీరాల టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ ఐహెచ్‌ఆర్‌సీ జెనీవా ఇండియన్ నేషనల్ చాప్టర్‌కు జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చీరాలకు చెందిన న్యాయవాది రాజేశ్వరి చేబ్రోలును నియమించారు. ఈ మేరకు ఐహెచ్‌ఆర్‌సీ జెనీవా భారత జాతీయ అధ్యక్షుడు, అంతర్జాతీయ రాయబారి డాక్టర్ కే.రాజానందన్ విజ్ఞాన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐక్య రాజ్యసమతి ఆర్థిక, సామాజిక మండలితో సంప్రదింపుల హోదా కలిగి ఐక్య రాజ్యసమితి మానవ హక్కుల హై కమీషనర్ కార్యాలయంతో అనుబంధంగా పని చేస్తున్న ఐహెచ్‌ఆర్‌సీ, జెనీవా మానవ హక్కుల పరిరక్షణ, శాంతి ప్రోత్సాహానికి కట్టుబడి ఉన్న ప్రపంచ వ్యాప్త సంస్థగా గుర్తింపు పొందింది. రాజేశ్వరి చేబ్రోలు నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఆమె పదవీ కాలం రెండేళ్లుగా ఉంటుందని పనితీరు సంతృప్తిగా ఉంటే పునరుద్దరణకు అవకాశం ఉంటుందనితెలిపారు. జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆమె జాతీయ, ప్రాంతీయ సమావేశాలు, సెమినార్లు, వర్క్‌షాపులు, ఈవెంట్ల నిర్వహణ, లాజిస్టిక్స్,సమన్వయం, రాష్ట్ర కమిటీలు, అంతర్జాతీయ భాగస్వామ్యంతో అనుసంధానం వంటి కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. అలాగే ఈవెంట్ల డాక్యుమెంటేషన్ నివేదికల తయారీతో పాటు జాతీయ అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి అప్పగించే ఇతర విధులను కూడా నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా ఐహెచ్‌ఆర్‌సీ జెనీవా ఆమె నియామకానికి అభినందనలు తెలియజేసింది. మానవ హక్కుల పరిరక్షణ దిశగా ఆమె సేవలు సంస్థకు మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఆర్వో ప్లాంట్‌కు మోటారు బహుకరణ



**కురిచేడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
కురిచేడులోని వైఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు 1980-81 సంవత్సరం పదో తరగతిబ్యాచ్ పూర్వ విద్యార్ధులు ఆర్వోప్లాంట్‌కు మోటారును బహుకరించారు. మంగళవారం పూర్వ విద్యార్థులు నేతృత్వంలో రూ.26వేలు విలువైన మోటారును రిటైర్డ్ ఎస్ఎస్ఏ అసిస్టెంట్ ఇంజనీర్ చప్పిడి విల్సన్ ప్రధానోపాధ్యాయులకు అందించారు. నీటి సరఫరా ఆగిపోయినందున స్పందించి మోటారును అందించడం పట్ల ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులుపురుగు మాత్రలను మింగించాలి

**- వైద్యాధికారి ఎస్.సిద్దప్ప**



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ఆశాడే స్పర్శ కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు వైద్యాధికారి ఎస్.సిద్దప్ప తెలియజేశారు. స్థానిక పీహెచ్‌సీ అవగాహన వారోత్సవాల కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి నులు పురుగు కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్ధులకు మాత్రలను మింగిస్తామని తెలిపారు. సూపర్‌వైజర్ కే.పద్మావతి, సీహెచ్ఓ శివరామయ్య, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# గెస్ లెక్చర్ నియామకానికై ధరఖాస్తులు ఆహ్వానం

**అద్దంకి , ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
అద్దంకిలోని కెఆర్‌కె డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర సబ్జక్టును భోదించేందుకు గెస్ లెక్చరర్ పోస్టు భర్తీ కొరకు అర్హులైన అభ్యర్ధుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. పి.జిలో 55శాతం మార్కులు కలిగివుండాలి. నెట్,స్లెట్, పిహెచ్‌డి వున్నవారికి ప్రాధాన్యత వుంటుంది. ఈనెల 7వ తేది ఉదయం 10.30గంటలకు కళాశాలలో ఇంటర్యులు జరుగుతాయని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

# రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ





**కొరిసపాడు , ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**
మండలంలోని సోమవరప్పాడు గ్రామంలో రీ సర్వే నిర్వహించిని రైతులకు మంగళవారం కొరిసపాడు తహసిల్దార్ జీవీ సుబ్బారెడ్డి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సభలో ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఉన్నసుమారు వెయ్యి ఎకరాల వ్యవసాయ భూములకుసర్వేయర్లు కొలతలు నిర్వహించారన్నారు. వారి కొలతలలో సుమారు ఆరు ఎకరాలు వ్యత్యాసం నమోదయిందన్నారు. ఎప్పుడో శతాబ్ద కాలం ముందు బ్రిటిష్ వారి హయాంలో దేశంలో భూములకు కొలతలు నిర్వహించారన్నారు. భూముల కొలతలు నిర్వహించడానికి ఆనాడు ఉపయోగించిన పరికరాలు, ఇప్పటి ఆధునిక కాలంలో ఆధునిక పరికరాలతో నిర్వహించిన కొలతలకు ఈ తేడా ఉండవచ్చు అన్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గుర్తించి ఎకరాకు సుమారు 5 సెంట్లు దామాషా తేడాతోకొలతలు ఉండవచ్చని నిర్ధారించిందన్నారు. ఆదామాషాలో రైతులకు కొంచెం అటు ఇటు రాజముద్రతో పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకవేళ పక్క రైతుల భూమిలోతేడా ఉన్నఆ భూమి కలిసి ఉంటే పరస్పర అంగీకారంతో భూమి వ్యత్యాసాలను సరి చేయ వచ్చు అన్నారు. అనంతరం రైతులకు ఎంపీపీ సాదినేని ప్రసన్న కుమారి ద్వారా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల సర్వేయర్ ఎం శ్రీనివాసరావు వి ఆర్ ఓ ప్రియాంక గ్రామ సర్వేయర్ ఇమ్మానుయేల్ గ్రామ ఉపసర్పంచ్ మన్నే దుర్గారావు, గ్రామ టిడిపి నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు, రేగుల రామారావు ,వడ్లమూడి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మరో గ్రంధాలయ ఉద్యమ బస్సుయాత్ర ముగింపు





**అద్దంకి , ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర మంగళవారం నాగార్జున యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ కంచర్ల గంగాధర్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు బస్సు యాత్ర ముగింపు కార్యక్రమం జరిగినది. ప్రొఫెసర్ స్వరూప రాణి కార్యక్రమమునకు అధ్యక్షత వహించినారు. వైస్ ఛాన్సిలర్ కంచర్లగంగాధర్ మాట్లాడుతూ పుస్తక పఠనమే జ్ఞాన పఠనం అని.. లక్ష్యసాధనకు ఏకైక మార్గమే పుస్తక పఠనం అని అన్నారు. మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ జీవితంలో ఏం సాధించాలన్నా ఎలాంటి గౌరవం పొందాలన్నా పుస్తక పఠనమే ఏకైక సాధనమని, ప్రతి గ్రామంలో పట్టణంలో గ్రంధాలయాలు సమిష్టి కృషితో ఏర్పాటు చేసుకొని పుస్తక పఠనంతో ముందుకు వెళ్లాలని త్రిమూర్తులు పిలుపునిచ్చారు. మరో గ్రంథాలయ ఉద్యమం పోస్టర్స్ న్ను విని ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో మరో గ్రంథాల ఉద్యమ బాధ్యులు మంచి కంటి వెంకటేశ్వర్‌రెడ్డి, రంగిశెట్టి శ్రీనివాసరావు, కస్తూరి ప్రభాకర్,కందుకూరి రాము,డాక్టర్ జి ఆనంద్ , కే బుజ్జి బాబు, కాసుల రవికుమార్, వి శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలి- సిఐటియు



**సంతమాగులూరు, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. అంతే కాకుండా పలు డిమాండ్స్ తో ఈనెల 12వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆశా కార్యకర్తల రోజు సందర్భంగా మండల కేంద్రమైన సంతమాగులూరు లోని ప్రాథమిక వైద్యశాలలో ఆశా వర్కర్స్ తో సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తుందనీ ఈ విధానాన్ని వెంటనే కార్మిక వర్గం వ్యతిరేకించాలన్నారు. దానిలో భాగంగా ఈనెల 12వ తేదీ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మె చేయడం జరుగుతుందని ఈ సమ్మెలో ఆశా,అంగన్వాడి కార్యకర్తలు,మధ్యాహ్న భోజనం తదితర సంఘటిత వర్కర్స్ మరియు గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఉపాధి కార్మికులు, రైతులు, బిల్డింగ్ వర్కర్స్ అన్ని కార్మిక వర్గాలు కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం వైద్యాధికారి నిర్మల్ కుమార్ కి సమ్మె వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలోఆశా వర్కర్ యూనియన్ నాయకులు కమల, ఎస్.కె మస్తాన్, బి, రుతమ్మ, లక్ష్మీ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సోమవరప్పాడులో పర్యటించిన జె.సి

**- పాస్‌పుస్తకాల పంపిణీ పరిశీలన మేదరమెట్లలో రేషన్ షాపు తనిఖీ**





**కొరిసపాడు , ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ప్రకాశం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మంగళవారం మండలంలోని సోమవరప్పాడు, మేదరమెట్లలో పర్యటించారు. ముందుగా సోమవరప్పాడులో రైతులకు పంపిణీ చేస్తున్న పాస్ పుస్తకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కొందరు రైతులకు జె.సి. పాస్ పుస్తకాలను అందజేశారు. అనంతరం మేదరమెట్లలోని 5నంబరు చౌకధరల దుకాణాన్ని జె.సి. పరిశీలించారు. షాపు నిర్వాహణ సంబంధించిన రికార్డులను పరిశీలించి, షాపు నిర్వాహణ పట్ల సంతృప్తి వెలుబుచ్చారు. ఆమె వెంట తహశీల్దార్ జి.వి.సుబ్బారెడ్డి పలువురు రెవిన్యూ అధికారులు వున్నారు.

## నూజెళ్ళపల్లి, శంకరాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**దర్శి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని నూజెళ్ళపల్లి, శంకరాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు రబీ సీజన్ 2025-26 లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలన్నారు. రబీ 2025-26 సీజన్లో సాగు చేసిన ప్రతి పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు ఉన్న రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులవుతారని చెప్పారు. రైతులందరూ రైతు నమోదు కలిగి ఉండాలని రైతు రిజిస్ట్రేషన్ ఐడీ ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు,వ్యవసాయ సహాయకులు భారతి భాయ్,ఆంజనేయులు,గ్రామరైతులు పాల్గొన్నారు.



# కేబుల్ దొంగలు అరెస్టు.. 4.5 లక్షల సొత్తు రికవరీ








**- సిబ్బందికి రివార్డు బహుకరణ**

**బల్లికురవ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
నూనుగు మీసాల నూతన యవ్వనంలో దుర్వ్యసనాలకు బానిసలు అయిన ఐదుగురు యువకులు కూటమి కట్టారు. ఈజీ మనీ సంపాదనే లక్ష్యం. తెలికపాటి దొంగతనాలే టార్గెట్. పగటి పూట రెక్కి. ప్రాంతాలలో కేబుల్ వైర్లను, ఆగిపోయిన గ్రానైట్ కర్మాగారాలలో విద్యుత్ ఉప కరణాలను చోరీలు చేయడం లక్ష్యంగా ఎంచుకున్నారు. ఉమ్మడి ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాలలో తాము ఎంచుకున్న లక్ష్యాలను కొల్లగొట్టారు. జల్సాలు చేశారు. ఈ కేటుగాళ్ల జల్సాలకు మంగళవారం ఖాకీలు లాటి దెబ్బ రుచి చూపించారు. బల్లికురవ బస్ స్టేషన్ సమీపంలో అయిదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో సంతమాగులూరు సీఐ కాకుమాను వెంకటరావు సారధ్యంలో బల్లికురవ ఎస్సై నాగాజు నేతృత్వంలో మెరికలు లాంటి పోలీసు సిబ్బంది.. ముద్దాయిలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు లక్షల 40 వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ముద్దాయిల వివరాలను సీఐ వెంకట్రావు వివరించారు. బాపట్ల మండలం పిన్నివారిపాలెం గ్రామానికి చెందిన కొమరగిరి ప్రసాద్(21), సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామానికి చెందిన కాసిమల్ల శ్యాంబాబు(22), బాపట్ల పట్టణంలోని రామకృష్ణాపురంకు చెందిన ఈగ లక్ష్మీనారాయణ(21), కర్లపాలెం మండలం నందాయపాలెంకు చెందిన కల్లూరి ఏసోబు(20), కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెంకు చెందిన రావినూతల రాజశేఖర్(20) ఉన్నారు. వీరి వద్ద నుండి బల్లికురవ మండల పరిధిలో మూడు కేసులకు సంబంధించి 50 కేజీల రాగి వైరు, నరసరావుపేట పట్టణ పరిధిలో నమోదైన కేసులో 30 కేజీల రాగి వైరు, అద్దంకి పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో 20 కేజీల రాగి వైరు, బాపట్ల రోరు పరిధిలో నమోదైన కేసులో రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముద్దాయిలను అదుపులోకి తీసుకునేందుకు సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసు సిబ్బంది నాగరాజు, సునీల్, ప్రేమ నిధి, ఏడుకొండలు, హోంగార్డు రవికి సీఐ వెంకటరావు రివార్డు అందజేశారు. ముద్దాయిలను అద్దంకి న్యాయ స్థానానికి తరలించారు.







